కామెడీ కథ

'ఆంజనేయా' అంటూ అమ్మ ఆప్యాయంగా పిలిచినా, 'అంజిబాబూ' బొంగురు గొంతుతో బామ్మ కేక వేసినా, 'ఒరేయ్ .అంజిగా!' నిత్యం కసురుకునే నాన్న కరుగ్గా పిలిచినా, 'ఆంజనేయా..మహానుభావా! భావస్ఫోరకంగా సన్నిహితులు పలకరించినా, ఆంజనేయులూ- ఇంజినాయిలూ' అంటూ స్నేహితులు ఎగతాళిగా ఎద్దేవా చేసినా...అతని పేరు ఆంజనేయులు! ఆంజనేయులు పూర్తిపేరు 'ఆంజనేయ వరసత్య శివసుబ్రహ్మణ్య బాలా సుకుమార్'.

# ఆంజనేయులు అక్షరయాత్ర



ఆంజనేయులు అక్షరాలు చాలా బాగుంటాయి. ముత్యాల బారుల్లా, దానిమ్మ గింజల్లా, మొక్కజొన్న గింజల వరుసల్లా, తెల్లని కాగితాలపై నల్లని తుమ్మెద రెక్కల్లా అందరికీ ఆనందం కలిగించేలా అందంగా వుంటాయి.

'మనవాడు చాలా అదృష్టవంతుడోయ్. చక్కని హాండ్ రైటింగ్ వున్నవారికి చక్కని భవిష్యత్తు వుంటుందంట' ఆఫీసర్ అభిమానంగా అన్నా, 'చక్కని భవిష్యత్తే కాదు, అంతకంటే అదృష్టవంతురాలైన అనుకూలవతి అయిన అర్థాంగి లభిస్తుందట' అని సహోద్యోగిని అరుంధతి కామెంట్ చేసినా, 'అర్థాంగి అందరికీ లభిస్తుందిగానీ వీరి రైటింగ్ మరొకరికి రాదు' మేనేజర్ మహదానందం కోసం ములగ చెట్టు ఎక్కించే ప్రయత్నం చేసినా, 'వీడు కాబోయే ఆంధ్రుల అభిమాన రచయిత' నెలాఖరులో అప్పులు కావలసివచ్చినప్పుడల్లా, సరదాగా పార్టీలు తీసుకోవాలని అనిపించినప్పుడల్లా ఇలా 'అష్టోత్తరం'లో ఆంజనేయులుని అర్చించినట్టు కనిపించినా, ఆంజనేయులు అక్షర రమ్యతను మొట్టమొదట కనిపెట్టినవాడు ఆఫీసరే..అంతే..ఫైళ్లన్నింటిపై అందంగా అక్షరాలు వ్రాయించేవాడు..తీరిక సమయాల్లో ఇంటికి తీసుకువెళ్లి మరీ వ్రాయించేవాడు. పిల్లల పుస్తకాలేమయినా వుంటే వాటికి అట్టలు వేయించి టైటిల్స్ వ్రాయించేవాడు.

ఆంజనేయులు మొహమాటపడేవాడు కాడు. ఎవరు చెప్పినా కాదనలేకపోయేవాడు. అందులోనూ ఆఫీసరాయె. ఆఫీసు స్టాఫందరికీ కావలసినవాడాయె.

అలా గంటలు గంటలు నిర్విరామంగా ఆంజనేయులు వ్రాస్తూనే వుండేవాడు. అయినా అందంగా, ఇంకా అందంగా, అక్షరాలను అలుపూ సొలుపూ లేకుండా కాగితాలపై చెక్కేవాడు.

అలా అలా అందరూ ఆంజనేయులు అక్షర సేవ అందుకునేవాళ్లే. ఇంకా బ్రహ్మచారిగా ఆంజనేయులు ఎక్స్‌ప్లాయిట్ చేయబడేవాడేమో, ఒక హఠాత్పరిణామం జరగకపోతే.

ఆంజనేయులు పెళ్లి జరిగిపోయింది అందాల 'ఆండాళ్లు'తో.

ఆండాళ్లు నిజంగా అందమైన పిల్ల. కుందనపు బొమ్మలా వుంటుంది. ముద్దమందారంలా వుంటుంది. ముగ్ధమనోహరంగా నవ్వుతుంది. ముద్దుముద్దుగా మాట్లాడుతుంది.

కాకపోతే ఆమెతో ఒకటే చిక్కు. చాదస్తం..చెబితే వినదు. అర్థం చేసుకోదు. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించదు. ఆమెకు తోచదు. తోచితే అదే వేదం.

**''అక్షరక్రమంలో రెండవ అక్షరం 'ఆ'. 'ఆ' మీద ఆర్టికల్ వ్రాయండి. ఆ అంటే..ఆ..జ్ఞాపకమొచ్చిందండీ..ఆవకాయ! ఆంధ్రుల ఆవకాయండీ! ఆంధ్రతేజాన్ని, ఆంధ్రుల కీర్తిని అంతర్జాతీయ స్థాయికి ఎగరవేసిన ఆవకాయ గురించి వ్రాయండి..ఎలా చేస్తారో! ఎలా వ్రాయాలో నేను చెబుతాను. ఎలా తయారుచేయాలో నాకు తెలుసుగనుక...'' ఆండాళ్లు తాదాత్మ్యంలోకి వెళ్లిపోయింది.**

అయినా ఆంజనేయులుకి ఆమె ఆరాధ్య దేవత. ఇంటిదీపం. బెటర్ హాఫ్. ఆమె తోడితే అతని లైఫ్. ఆమె కోరడం ఆలస్యం, క్షణాల్లో తీర్చేవాడు.

ఇంట్లో గ్రైండర్, టి.వి, వాషింగ్ మెషీన్ అన్నీ అమర్చిపెట్టాడు.

ఓరోజు ఆఫీసు పని ఇంట్లో చేసుకుందామని తెచ్చుకున్న ఆంజనేయులి చేతివ్రాత వున్న కాగితాలు ఆమెకంట పడ్డాయి.

తెల్లని కాగితాలపై నల్లని ముత్యాల్లా మెరుస్తూ బారులు బారులుగా, వంకర దారులు తెలియని యాత్రలా సాగిపోయే అక్షరాలు..ప్రింట్‌లా వున్న అక్షరాలు. ప్రింటింగ్ అక్షరాలను సైతం మరపించేలా, మైమరపించేలా, కళ్లను మిరుమిట్లు గొలిపేలా వున్న ఆ అక్షరాలను చూసి ఆండాళ్లు ఆంజనేయులుని అడగక అడిగింది.

''అబ్బ! ఎవరిదండీ ఇంత చక్కని దస్తూరి''

ఆంజనేయులుకి ఆశ్చర్యమేసింది. పెళ్లయి ఏణ్ణర్థమైనా తన దస్తూరీ చక్కదనం అర్థాంగికి తెలియకపోవడం దురదృష్టకరమనిపించింది.

''ఇంకెవరిదీ! నీ పతిదేవునిది!'' మొదటిసారి ఆంజనేయులు కాలర్ ఎగరేశాడు.

''అబ్బ! ఎంత బావుందండీ! మీరెందుకు ఆర్టికల్స్ వ్రాయరూ!''

ఆంజనేయులు ఆలోచనలో పడ్డాడు.

'నిజమే..తానెందుకు ఆర్టికల్స్ వ్రాయకూడదూ! అందమైన అక్షరాలు రచయిత కావటానికి మొట్టమొదటి అర్హత అని ఎవరూ చెప్పలేదే! అయినా తనకు మాత్రం ఎందుకు స్పందన కలగలేదూ!'

సందేహంగా తనవైపు చూస్తున్న భర్తతో ఆండాళ్లు అంది.

''మీరు వ్రాయగలుగుతారు. చక్కగా వ్రాయగలుగుతారు. బహు చక్కగా వ్రాయగలుగుతారు. వ్రాసేవాళ్లకన్నా మీరేమీ తీసిపోరు. మీరు గొప్ప రచయిత కాగలరు!''

ఆంజనేయులుకి తెలియకుండానే ఆమె మాటలు హిప్నాటిక్ సజెషన్స్‌లా పనిచేశాయి.

ఓ శుభముహూర్తాన..ఏకాదశి శుక్రవారం ఉదయం భర్తతో అభ్యంగన స్నానం చేయించి, తాను చేసి, ఆండాళ్లు ఆంజనేయులు కలంలో సిరా పోసింది. అక్షరాభ్యాసం మొదలుపెట్టింది.

టేబిల్‌పై పసుపు నీళ్లు చల్లి, వరిపిండితో ముగ్గువేసి, కుంకుమ అద్దించి, టేబుల్‌పై ఓ రైటింగ్ పాడ్, దానిపై 'ఓం' అనే బీజాక్షరం, రైటింగ్‌పాడ్‌పై రెండొందల పేజీల తెల్లకాగితాల



పుస్తకం. ఆ పుస్తకంపై మ 'ఓం'కారనాదం కుంకుమతో వ్రాయించింది. అట్ట తెరిచిన మొదటిపేజీలో అవిఘ్నమస్తు, ఓం గణేశాయనమః, శ్రీరాములవారి సహాయము కావలెను వగైరా వగైరా మాటలెన్నో కుంకుమలతో రంగులద్దుకొన్నాయి.

ఇంత హడావిడి చూచి ఆంజనేయులు హడలెత్తిపోయాడు.

ఇబ్బందిగానే వున్నా పంచె ధోవతీ, ఉత్తరీయాలలోనే కుర్చీలో కూర్చుంటూ మెల్లగా ఆండాళ్లు అందించిన ఖరీదైన పార్కర్ పెన్ అందుకున్నాడు.

అదీ..ఆండాళ్లు అంతకు ముందురోజే ముహూర్తం చూచి మరీ కొని తెచ్చింది.

''దేనిగురించి వ్రాయమంటావే ఆండాళ్లూ!'' ఆంజనేయులు విసిగాడు.

''దేనిగురించి అని అంటారేమిటండీ! అక్షరక్రమంలో మొదలుపెట్టండి. 'అ' అంటే 'అమ్మ'. అమ్మగురించి వ్రాయండి. అమ్మ అంటే మీ అమ్మో, మా అమ్మో అనే అనుమానం వస్తుందిగదండీ. ఎవరి గురించి వ్రాయాలి? మీ అమ్మ అయితే నాకు అత్తయ్య. మా అమ్మ అయితే మీకు అత్తయ్య. మీ అమ్మ గురించి వ్రాయాలంటే ఆమె గురించి నాకు తెలిసింది తక్కువ. మా అమ్మ గురించి అయితే రెండువందల పేజీలు కూడా చాలవు. ఊహు..వద్దులెండి, అమ్మగురించి వ్రాయడం వాయిదా వేద్దాం లెండి...''

ఆంజనేయులు హతాశుడై ఆమెవైపు నోరు వెళ్లబెట్టి చూస్తున్నాడు.

'అక్షరక్రమంలో రెండవ అక్షరం 'ఆ'. 'ఆ' మీద ఆర్టికల్ వ్రాయండి. ఆ అంటే..ఆ ..జ్ఞాపకమొచ్చిందండీ..ఆవకాయ! ఆంధ్రుల ఆవకాయండీ! ఆంధ్రతేజాన్ని, ఆంధ్రుల కీర్తిని అంతర్జాతీయ స్థాయికి ఎగరవేసిన ఆవకాయ గురించి వ్రాయండి..ఎలా చేస్తారో! ఎలా వ్రాయలో నేను చెబుతాను. ఎలా తయారుచేయాలో నాకు తెలుసుగనుక...'' ఆండాళ్లు తాదాత్మ్యంలోకి వెళ్లిపోయింది.

**సూర్యప్రసాదరావు**

ఆంజనేయులు ఆలోచిస్తూనే వున్నాడు. 'ఎలా మొదలుపెట్టాలి? ఎలా ఆరంభించాలి? ఆరంభంలోనే ఎలా పాఠకులను ఆకట్టుకోవాలి?

''ఆరంభించమంటే..ఆరంభించరే! అవతల వర్జ్యం వచ్చేస్తుంది..ఆరంభించండి..''

బలవంతాన ఆండాళ్లే భర్త చేయి పట్టుకొని మొదట తనే..శ్రీరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు వ్రాయించి, 'ఆవకాయ' అని హెడ్డింగ్ పెట్టించింది.

ఈలోపు వర్జ్యం వచ్చేసింది.

''ఆకలేస్తుందే! ఉదయం నుండి పచ్చి మంచినీళ్లు కూడా త్రాగనీయలేదు కదా. గొంతు ఎండిపోతోంది. నాలుగు కాఫీ చుక్కలతో గొంతు ముందు తడుపుదూ'' ఆంజనేయులు బ్రతిమాలాడు.

ఆండాళ్లు వంటింట్లోకి వెళ్లిపోయింది.

'హమ్మయ్య' ఆంజనేయులు గట్టిగా నిట్టూర్చాడు.

కలం ముందుకు సాగనిద్దామని ఆంజనేయులు ప్రయత్నించాడు. కలం ముందుకు సా

లేదు సరికదా మొరాయించింది. ఆలోచిస్తూనే వున్నాడు.

''అయ్యో! ఇంకా మొదలుపెట్టలేదేమిటండీ! వర్షం వచ్చేసింది. అంతల రాహుకాలం కూడా రానే వచ్చింది.''

చిరచెంగుతో కాఫీ గ్లాసు పట్టుకొచ్చి ఆంజనేయులు కందించింది.

అప్పటికి ఆంజనేయులు ట్రాన్స్‌లోంచి బయటపడ్డాడు.

''అబ్బ! ఆవకాయ పెట్టే విధానం కూడా తెలియదాండీ. పచ్చిమామిడికాయలు ముక్కలు చేసుకోవాలి.. పుల్లనివే సుమా! ఆవపిండి, కారం, ఉప్పు సమపాళ్లలో.. ''

ఆంజనేయులు చేత ఆండాళ్లు వ్రాయించేస్తోంది.

ఆంధ్రుల అభిమాన ఆవకాయపై ఓ పేజీ తయారయింది.

ఇంతలో గడియారం తొమ్మిది గంటలు కొట్టింది.

''ఆఫీసుకు టైమవుతోంది..ఇహ లేవనా!'' ఆంజనేయులు లేచిపోయాడు.

ఆండాళ్లు ఆ రాత్రికి ఆంజనేయులుని నిద్రపోనివ్వలేదు. ఆర్టికల్ పూర్తిచేసేంతవరకూ టేబిల్ లైటు ఆరనివ్వనూ లేదు.

''అబ్బ! నిద్ర వస్తోంది..రేపు వ్రాస్తాను లేవే..''

''ఇంకా నయం! ఆలస్యం అమృతం విషం అని ఊరికే అన్నారా! ఈరాత్రే పూర్తిచేయాలి..అంతే!''

ఆండాళ్లు మొండి పట్టుదల పట్టిందంటే..దానికి తిరుగులేదు.

ఆంజనేయులుకి అర్థమైపోయింది.

'తను గొప్ప రచయితైపోవాలి. ప్రముఖ రచయితల ఫోటోల సరసన తన ఫోటోను కూడా ఆండాళ్లు చూచుకోవాలి. అందాకా తనను కడుపారా భోజనం చేయనివ్వదు. కంటినిండా కునుకు తీయనివ్వదు!'

ఆంజనేయులు అక్షరాలు చిందించడం మొదలుపెట్టాడు. అంతా గజిబిజి..గందరగోళం..చిందర వందరగా వస్తోన్న ఆలోచనలు..క్రమపద్ధతిలో కూడని మాటలూ.. వాక్యాలూ..కలగూర గంపలూ.. కలగాపులగంగా.

ఓ కాగితం వ్రాసి చించేశాడు. మరో కాగితం..మరొక కాగితం..వ్రాస్తూనే వున్నాడు. చించేస్తూనే వున్నాడు.

ఇంతలో ఆండాళ్లు ఆవులించింది. ముసుగు వేసి ముడుచుకుంది.

ఇదే అదననుకొని ఆంజనేయులు లైటు ఆర్పేశాడు.

పట్టకేలకు నాలుగు రాత్రుళ్లు జాగారం చేసి 'ఆవకాయ' మీద అద్భుతమైన ఆర్టికల్ తయారుచేసి, పత్రికకు పంపించాడు.

అప్పటినుండీ నిరీక్షణ..ప్రతివారం ఎదురు చూపులే..

పన్నెండు వారాలు గడిచిపోయినా పబ్లిష్ అయ్యే సూచనలు కనిపించలేదు.

ఇంతలో అట్లతద్దె రానే వచ్చేసింది.

'ఏమండోయ్! అట్లతద్ది వచ్చేసింది. అట్లతద్దోయ్..ఆరట్లోయ్.. ముద్దపప్పోయ్..మూడట్లోయ్.. ఎంచక్కా అట్లతద్ది మీద ఓ ఆర్టికల్ వ్రాసి పంపించరూ..''

గోముగా మోము పెట్టిన అర్ధాంగి కోరికకు ఆంజనేయులు 'ఓయస్' అనేశాడు.

మరో మూడురాత్రుళ్లు పూర్తిగా తగలబెట్టేటప్పటికిగానీ 'అట్లతద్దీ..ఆరట్లు' ఆర్టికల్ పూర్తి కాలేదు. దానిని మరో ఆంధ్రుల అభిమాన పత్రికకు పంపించాడు.

అప్పటినుండీ మళ్లీ నిరీక్షణ ప్రారంభం. వారాలు గడుస్తూనే వున్నాయి. ఆవకాయ కనికరించలేదు. అట్లతద్ది ఆంజనేయుల్ని రచయిత చేయనూలేదు.

ఇలా ఆర్టికల్స్‌తో లాభం లేదనుకున్నాడు.


'తనో కవిత వ్రాస్తేనో!'

ఎప్పటినుంచో ఆండాళ్లు అంటూనే వుంది.

'కాదేదీ కవితకనర్హం..కుక్కపిల్ల..అగ్గిపుల్ల..సబ్బుబిళ్ల..'

'తను కవిత వ్రాయాలి. కవితంటే? మాటల్ని వాక్యాలుగా పేర్చి, వాక్యాలను విడగొట్టి ఒకదానికొకటి పొందిక లేకుండా..తనూ తయారుచేయగలడు. తయారుచేసి చూపించగలడు.

మరి..ఇన్‌స్పిరేషన్!




ఇంట్లో అందమైన భార్యనుంచుకొని, పరాయిదాని నుండి ప్రేరణ పొందితట్టు.

అవును! ఆండేళ్లే ఇన్‌స్పిరేషన్..మంచి ఇన్‌స్పిరేషన్!

ఆదివారం మధ్యాహ్నం! ఆండాళ్లు హాయిగా నిద్రపోతోంది.

ఆంజనేయులు తదేకంగా ఆమెనే చూస్తున్నాడు.

కాగితంపై కలం..చూపులు ఆమెపై..అక్షరాల్ని కాగితంపై పరుగులు తీయించాడు.

'ఆండాళ్లూ...ఆండాళ్లూ...
నిన్ను చూస్తుంటే
నా కడుపునిండా ఉండ్రాళ్లు
నీవు లేని క్షణాన
నా బ్రతుకంతా గుండ్రాళ్లు
నా జీవనవాహిని నిండా
బండ్రాళ్లే..బండ్రాళ్లే!'

వ్రాసుకున్నది ఒక్కమారు చూసుకున్నాడు. బావుందనిపించింది. అద్భుతంగా అమరిన అంత్యప్రాస..పాడుకోవడానికి చిన్న చిన్న చరణాలు..తేలికైన పదాలు.

మరొక్కమారు పాడుకున్నాడు. ఫెయిర్ చేశాడు. ఆదివారమైనా పోస్ట్‌చేయడానికి సిద్ధంగా స్టాంపులంటించిన కవర్‌లో సీలు చేసేశాడు.

అప్పుడే..సరిగ్గా అప్పుడే.. ఆండాళ్లు నిద్ర లేచింది.

నిద్ర లేవడమే తరువాయి, ఎదురుగా టేబుల్‌పై చిత్తుప్రతి ఆమె కంటపడింది.

'ఆండాళ్లూ...ఆండాళ్లూ...'

ఆండాళ్లు క్షణకాలం పరవశించిపోయింది.

'తనేనా ఈ ఆండాళ్లు! తనేనా ఆయనను స్పందించగలిగిన ఊర్వశి.. ఓ శకుంతల.. ఓ కిన్నెరసాని..'

''ఎంత బావుందండీ! మీకు కవిత్వం బాగా పలుకుతుంది. ఆ నడకే చాలాబావుంది'' మెచ్చుకోలుగా అంటున్న ఆమెవంక ఆంజనేయులు ఆరాధనగా చూచాడు.

మరునాడే దాన్ని మరో సంచలన వారపత్రికకు పంపించాడు.

వారాలు గడిచిపోయాయి. తిరిగి అది ఆంజనేయులు ఇంటి తలుపు తట్టలేదు.

ఇంతలో...మరో అవకాశం!

''ఏమండోయ్! 'అరటికాయ కూర' వంటల పోటీ పెట్టారండోయ్! మొదటి బహుమతి వెయ్యిరూపాయలు.''

ఆఫీసు నుండి రావడం

# మహారాజుల వింత అభిరుచులు

మహారాజులు ఏ పనిచేసినా ఎంతో విచిత్రంగానూ, ఆశ్చర్యంగానూ ఉంటుంది. ఓ రాజు ఏం చేశాడో తెలుసా? మూడులక్షల రూపాయలు ఖర్చు పెట్టి పావురాలకు పెళ్లిచేశాడు. పావురాల పెళ్లంటే విడ్డూరంగా లేదూ! అయితే ఇది నిజంగా జరిగినదే.

వివరాల్లోకి వెళితే...బరోడా రాజయిన ఖాండేరావు గైక్వాడ్ గారికి పావురాలకు పెళ్లి చేయడమంటే మహాసరదా. సంవత్సరంలో మూడుసార్లు పెళ్ళిళ్ళు జరిపిస్తుండేవాడు. ప్రతీ పెళ్లికి లక్షరూపాయలు ఖర్చు పెట్టేవాడు. పావురాల్ని బాగా ముస్తాబుచేసి ఏనుగుపైన కూర్చుండబెట్టేవారు. ఎంతో వైభవంగా సవారీ బయలుదేరేది. వధూవరులకు ప్రజలు యథోచితమైన కానుకలిచ్చేవారు. మామూలుగా జరిగే వివాహాల్లో ఉన్న రివాజులన్నీ పావురాల పెళ్లిళ్లలోనూ ఉండేవి. తన 14 సంవత్సరాల పరిపాలనలో బరోడా రాజావారు 42 సార్లు పావురాలకు పెళ్లిళ్ళు చేసి అందుకోసం 42 లక్షలు ఖర్చుపెట్టారు.

ఇలాగే ఓర్చా (మధ్యప్రదేశ్) మహారాజు ఏటా వసంతఋతువులో సాలిగ్రామ్-తులసీలకు లక్షలు ఖర్చుపెట్టి ఘనంగా వివాహం జరిపించేవారు. దివ్యంగా ఊరేగింపు జరిగేది. పెళ్లికానుకలుగా వజ్రవైఢూర్యాలు లభిస్తుండేవి. పెళ్లికుమారునకు విలువైన కట్నాలు చదివించేవారు. ఇంతేగాక సైనికవందనాలు కూడా జరుగుతుండేవి. మగపెళ్లివారిని తీసుకుని రాజుగారు దేవాలయం దగ్గరికి రాగానే 17 ఫిరంగుల సలాముతో వధూవరులకు (తులసీ-సాలిగ్రామ్) స్వాగతం పలికేవారు.

భరతపూర్ రాజు కిషన్‌సింహ్ అలవాట్లు, అభిరుచుల గురించి చెప్పేదేమిటి? ఆయన వింత అలవాట్లవల్ల ప్రజలెన్నో బాధలుపడ్డారు. న్యాయం చెప్పడంలో ఆయనకొక వింత అలవాటుండేది. తన ప్రయివేటు సెక్రటరీకి ఆయనొక ఆజ్ఞ జారీచేసేవారు. అదేమంటే ప్రతీ కేసు తాలూకు ఫైలు ఆదివారం ఆయన దగ్గరకు పంపాలి. సోమవారం మరల తీసుకోవాలి. కుడివైపు ఉన్న ఫైళ్ళు స్వీకరించేవారు. ఎడమవైపు ఉన్న ఫైళ్ళు తిరగ్గొట్టేవారు. ఆదివారం సాయంత్రం రాజుగారు తన రాణులందర్నీ ఒక స్థలానికి తీసుకువచ్చేవారు. మద్యం సేవిస్తూ ఉండేవారు. పడుకునే సమయంలో మత్తులో ఉన్న రాజుగారు అక్కడున్న ఫైళ్లను రెండుభాగాలుగా విడదీసి కుడి, ఎడమ భాగాలుగా సర్దమని రాణులను ఆజ్ఞాపించేవారు. ఈ విధంగా ప్రతీకేసు తీర్పు జరుగుతుండేది. రాజుగారు దేవుని అవతారమని భావించిన ప్రజలు మారుమాటాడేవారు కాదు.

సంగనూర్ రాజయిన రణవీర్‌సింహ్ మహా చెవిటివాడు. అంతకుమించిన గ్రుడ్డినమ్మకం గలవాడు. రాత్రి ఆలస్యంగా పడుకోవడం, పగలు ఆలస్యంగా నిద్రలేవడం ఆయన ప్రత్యేకత. ఆయన లేచేసరికి భార్యలందరూ ఆయన కాళ్ళు పడుతూ మధురగీతాలు ఆలపిస్తూ ఉంటారు. పడుకునేముందు రాజు జ్యోతిష్కులవారికి ''ఉదయం తాను (రాజు) లేచేసరికి తన ఎదుటికి ఎవరెవరు రావాలో చెప్పాలి'' అని ఆదేశించేవారు. పాపం...జ్యోతిష్కులు మహారాజుగారి జాతకం, పెద్దపెద్ద జ్యోతిష గ్రంథాలు దగ్గరపెట్టుకుని, ఆ రాజుగారిని ఎవరెవరు కలుసుకుంటారో వాళ్ళ జాబితా ఒకటి తయారుచేస్తుండేవారు.

కొల్హాపూర్‌లో ఓ రాజుకి చిత్రమైన అలవాటుండేది. ఆయన పగలంతా ప్రజల పరిపాలనా విషయాలు చూస్తుండేవారు. రాత్రివేషం మార్చుకుని తన సర్దారులతో బయలుదేరి ప్రజల్ని దోచుకునేవారు. ఈ విధంగా ఆ మహారాజు పరిపాలకునిగా, దోపిడీదారుగా ద్విపాత్రాభినయం చేసేవారు.

1398లో విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన హరిహర రాయలకు ఓ వింత అలవాటుండేది. ఆయన మహలులో 12వేల మంది రాణులుండేవారు. సైనికుల ఉద్యోగాలు, వాళ్లకార్యకలాపాలున్న రీతిలో రాణులు కూడా చిన్న పెద్ద తరగతికి చెందినవారై ఉండేవారు. ఒకామె గుర్రం మీద స్వారీ చేస్తే, మరొకామె పల్లకీలో ఊరేగుతుండేది. తాను చనిపోయేముందు రాజు రాణులను పిలిచి వాళ్లచేత ఓ ప్రతిజ్ఞా పత్రాన్ని వ్రాయించారు. అదేమంటే...రాజు చనిపోయాక వాళ్లందరూ ఆత్మహత్య చేసుకోవాలి. ఇంకా విచిత్రమైన విషయం ఏమిటంటే, రాజుగారి చావుకి కారణం ఓ రాణీ అట! అయితే రాజు చనిపోయాక ఏ రాణీ కూడా ఆత్మహత్య చేసుకోలేదు.

**-బద్దిగం పాండురంగారెడ్డి**

ఆలస్యం..ఆంజనేయులుకి ఆవ రం పత్రికా ప్రకటన వినిపించింది.

అవురావురుమంటూ ఆం ళ్లు అందించిన ఉల్లిపాయ పడోడీలు, టీ లాగి చి మళ్లీ కాగితాలతో కుస్తీ పడుతున్నాడుగాని ఆంజనేయులుకి తట్టలేదు.

''వంకాయ వంటి కూరం అన్నారుగానీ అరటికాయ వంటి కూరలు అ లేదుగదే..''

''అనలేదు గనకనే మీరం వారు. 'అరటి వంటి కూర' అంటూ ఉపోద్ఘా ం మొదలుపెట్టి అప్పుడు అందుకోండి తయా విధానం..''

ఆండాళ్లు మాటలు ఆంజ యులు మనసులోకి ప్రవేసిస్తే గదా! అభిమా న హీరోను చూడాల్సిన ప్రోగ్రామ్ ను అర్థాంతరంగా కాన్సిల్ చేం ం. చింది. చిత్తం మాత్రం కాగిత ల మీద..భక్తి.. ఆ హీరోగారి గ్లా ర్ పైన.

ఆండాళ్లు చెబుతూనే వుం ె. ఆంజనేయులు వ్రాసు నే వున్నాడు.

''బాగా ముదిరిన అరటికా లను కూరకు తీసుకోవాలి. వా ని పరిశుభ్రంగా కడిగి, కత్తిపీట తో తోలు పలుచగా తీసి, గుండ్రని చక్రాలవలె తరగాలి...''

అరటికాయ కూరపై ఆర్టికల్ తయారుచేయడానికి మరో రెండురాత్రులు వెచ్చించబడ్డాయి.

అది పోస్ట్ చేయబడింది!


మరో మూడునెలలకు 'అరటికాయ కూర' వంటల పోటీ ఫలితాలు వచ్చేశాయ్. వందమంది నిపుణుల పేర్లలో ఆంజనేయులు పేరు కనిపించలేదు.

అయినా ఆండాళ్లు నిరుత్సాహపడలేదు.

మరో అవకాశం కోసం చూస్తోంది, ఆంజనేయులు చేత అక్షరయాత్ర చేయించుదామని. నిజానికి ఆంజనేయులు కంటే ఆండాళ్లే ఆలోచిస్తోంది. ఆ ఆలోచన ఆంజనేయులు చేయలేడు. ఆండాళ్లు కలం పట్టలేదు.

ఆంజనేయులు ఆలోచనా పరిధులు ఆవకాయ, అరటికాయ కూర, ఆండాళ్లని దాటి విస్తరించడం లేదు. పది రచనలు చదవడు. చదివినవాటిని చక్కగా అవగాహన చేసుకోడు. అవగాహనను రచనకు పునాదిగా చేసుకోడు. సాధన చేయాలనే తపన పడడు.

అయినా ఆంజనేయులు అక్షరయాత్ర చేస్తూనే వున్నాడు.




రంగురంగుల పగటి కలలు కంటూనే వున్నాడు.

తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారం అందుకున్నట్లు!

రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు స్వంతం చేసుకున్నట్లు!!

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకై ఆహ్వానాన్ని అందుకున్నట్లు!!!

★